క్లుప్తంగా

'పెంగిళి'లో వైద్య శిబిరం

హన్మకొండ అర్బన్: నగరంలోని వడ్డెపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో హెల్త్ క్లబ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లిక పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పలువురు విద్యార్థులకు మలేరియా రాపిడ్, స్లైడ్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ కల్పన, అకాడమిక్ కోఆర్డినేటర్ పార్వతి, హెల్త్ క్లబ్ సభ్యులు డాక్టర్ సరిత, రజిత, పల్లవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో రెడ్‌క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత సంచార వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిషన్‌రావు, డాక్టర్ మదన్‌మోహన్, ఉప సర్పంచ్ ఉట్కూరి సునీల, వార్డు సభ్యుడు రవీందర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, కారోబార్ చాతళ్ల సదానందం, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్, గంగాధర్, సాగర్, అరుణ్, పవన్, నర్సింహచారి, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించాలి

ఎంజీఎం: ఎంజీఎం ఆస్పత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఎంజీఎం బ్రాంచ్ అధ్యక్షురాలు హేమలత డిమాండ్ చేశారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ ఎంజీఎం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొండా సురేఖకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ఎంజీఎంలోని ఆపరేషన్ థియేటర్‌లో 15ఏళ్లుగా కొందరే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మిగతా స్టాఫ్ నర్సులకు కూడా రొటేషన్ పద్ధతిలో థియేటర్‌లో డ్యూటీలు వేయాలని పలుమార్లు సూపరింటెండెంట్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌టీయూసీ కమిటీ నాయకులు సునీతారాణి, వందన, రాజ్యలక్ష్మి, శైలజ, బ్లెస్సీ, సుజిత, నాగలక్ష్మి, విశాల, రాధిక, రాజేశ్వరి, లావణ్య, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

జీఓ 142ను రద్దు చేయాలి

రామన్నపేట: వైద్య, ఆరోగ్య శాఖలో జీఓ నంబర్ 142ను రద్దు చేయాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నెహ్రూచంద్, యాదా నాయక్, మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి కోరారు. ఈమేరకు చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య రంగానికి 142 జీఓ గొడలిపెట్టు లాంటిదన్నారు.

చేప పిల్లల పంపిణీ



కరీమాబాద్: మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన మత్స్య రైతులకు చేప పిల్లలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేవీకే ప్రధాన శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ రాజన్న మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా గిరిజన మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు అందజేసినట్లు తెలిపారు. చేప పిల్లలను చెరువులో ఎలా వదలాలో మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ గణేష్ వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణజ్యోతి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు



హన్మకొండ కల్చరల్: భాద్రపద మాసం పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం పలు దేవాలయాల్లో పౌర్ణమి పూజలు నిర్వహించారు. భద్రకాళి దేవాలయంలో హైదరాబాద్ నుంచి వచ్చిన భక్తులు పూజలు, ధాన్యం నిర్వహించారు. వారితో పాటు ఆలయ ఈఓ శేషభారతి పాల్గొన్నారు. అలాగే సినీరంగానికి చెందిన నటులు శ్రీనివాసరావు, ప్రవీణ్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరీదేవి దేవాలయంలో రాత్రి పౌర్ణమి పూజలు నిర్వహించారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

కాశిబుగ్గ: శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని రంగనాథస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, కోశాధికారి సుల్తాన సమ్మక్క, ప్రధాన అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు, నాయకులు



కార్యక్రమంలో ఎన్‌సీసీ కేడెట్లు, తదితరులు

ఖిలా వరంగల్: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్పొరేటర్లు ముస్కమల్ల అరుణ, దిడ్డి కుమారస్వామి, వేల్పుకొండ సువర్ణ, బైరబోయిన ఉమ, పోశాల పద్మ సూచించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ 33, 34, 37, 38, 41వ డివిజన్లలో అధికారుల ఆధ్వర్యంలో వేర్వేరుగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికులు, ఆర్పీలు, రిటైర్డ్ ఉద్యోగులు, స్థానికులు, కార్పొరేటర్లు కలిసి రోడ్లు, ఇంటి పరిసరాల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముస్కమల్ల సుధాకర్, బోగి సురేష్, దామోదర్ యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సంగరబోయిన చందర్, శంభునిగుడి చైర్మన్ సిరబోయిన వాసుదేవ్, చందర్, రాంబాబు, కర్ణాకర్, ధర్మరాజు, అమర్ సోమశేఖర్, ప్రభాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కరీమాబాద్‌లో స్వచ్ఛతా హీ సేవా

ఖిలా వరంగల్: ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్ రామస్వామి గుడి ప్రాంగణంలో కార్పొరేటర్ మరుపల్లి రవి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ, ఎన్‌సీసీ కేడెట్ల నేతృత్వంలో పరిసరాలను శుక్రవారం శుభ్రం చేశారు. కార్యక్రమంలో బల్దియా సూపర్‌వైజర్ మాదాసు సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ వెంకన్న, టీచర్లు శోభారాణి, సీఓ సునీత, మరుపల్లి గౌతం, సురేష్, చీర రమేష్, ఆర్పీలు అంగన్‌వాడీ టీచర్లు జవాన్లు, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నా..



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వినయ్‌భాస్కర్

హన్మకొండ: నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 10వ డివిజన్‌లోని రాయపుర, పద్మాక్షి కాలనీలో సుమారు రూ.కోటి నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్, మాజీ డిప్యూటీ మేయర్ కాజాసిరాజుద్దీన్, స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, 7, 9వ డివిజన్ల కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారద, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోవిడ్‌లో వైద్యుల సేవలు వెలకట్టలేనివి

ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ సమయంలో వైద్యుల సేవలు వెలకట్టలేనివని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిమ రిలీఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో శుక్రవారం 3కే రన్ నిర్వహించారు. హనుమకొండలోని ములుగు క్రాస్‌రోడ్ నుంచి పబ్లిక్‌గార్డెన్ వరకు నిర్వహించిన రన్‌లో యువత, వైద్య సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు హనుమకొండ చౌరస్తాలో గుండె వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్య విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో రక్తదాన శిబిరంతో పాటు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఎంపీ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

హన్మకొండ: మహిళలను కాపాడలేని మధ్యప్రదేశ్ (ఎంపీ) ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తన పదవికి రాజీనామా చేయాలని విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎంపీలో బాలికపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వీసీహెచ్‌పీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, గిరిజనులు, దళితులు, బీసీలు, మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దె పాక ఎల్లన్న, బీసీ స్టడీ ఫోరం అధ్యక్షుడు సాయిని నరేందర్, పీపుల్స్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ అధ్యక్షుడు సోమ రామ్మూర్తి, ప్రజా సంఘాల నాయకులు చుంచు రాజేందర్, గురిమిల్ల రాజు, రవీందర్, ఉదయ్ సింగ్, కొమురయ్య, నిరంజన్, శాగంటి మంజుల, రాజమొగిళి, నర్సయ్య, ప్రవీణ్, నగేష్, కుమారస్వామి, ప్రవీణ్ కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

నగరంలో నేడు.. రేపు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 30న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జీ.సాంబరెడ్డి తెలిపారు. వడ్డెపల్లి చర్చి, పరిమళ కాలనీ, ఆర్టీసీ కాలనీ, సప్తగిరి కాలనీ, పూరిగుట్ట, పోలీసు కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిబిరం

కాజీపేట: హనుమకొండ విష్ణుప్రియ గార్డెన్స్ ఆవరణలో ఆదివారం నుంచి పది రోజుల పాటు ఉచిత యోగా శిబిరం నిర్వహించనున్నట్లు కోడం అశోక్ గురూజీ తెలిపారు.

రేపు వెస్ట్‌సిటీలో కంటి వైద్య శిబిరం

కాజీపేట: పట్టణ శివారులోని వెస్ట్ సిటీ -2 జెండా గద్దె వద్ద ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘు ఒక ప్రకటనలో తెలిపారు. నేత్ర వైద్య నిపుణురాలు సుస్మిత ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, మందులు అందించడంతో పాటు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

6న మంత్రి కేటీఆర్ రాక

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గానికి అక్టోబర్ 6న ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రానున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈక్రమంలో బహిరంగ సభ ఏర్పాట్ల కోసం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు.

లాభాల సొసైటీ నష్టాల్లోనా..?



మాట్లాడుతున్న చైర్మన్ రాజేష్

హసన్‌పర్తి: వంగపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొసైటీ ఆవరణలో పీఏసీఎస్ మహాజన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను లేవనెత్తారు. రూ.కోటి లాభాల్లో నడిచిన సొసైటీ.. ప్రస్తుతం రూ.1.82 కోట్ల నష్టంతో ఎందుకు నడుస్తోందని ప్రశ్నించారు. ప్రస్తుతం సీజన్ పంట కోసం రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని రైతులు ప్రశ్నించారు. వంగపహాడ్‌లో సొసైటీకి కేటాయించిన భూమి కబ్జాకు గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పీఏసీఎస్ గోదాం పనులు జరుగుతున్నాయని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మేర్గు రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల బ్యాంకులు తిరిగి అప్పు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయని తెలిపారు. రూ.లక్ష రుణమాఫీ ఇంకా కాలేదన్నారు. సమావేశంలో పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాసం



అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

మడికొండ: పోషణ మాసంలో భాగంగా మడికొండలోని రైతు వేదికలో డీడబ్ల్యూఓ మధురిమ అధ్యక్షతన శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. రీజనల్ సంచాలకులు ఝాన్సీ లక్ష్మీబాయి పాల్గొని గర్భిణులకు సామూహిక సీమంతం జరిపించారు. పిల్లలకు అన్న ప్రాసన, పప్పు దినుసులతో వంటకాలు, చేయించారు. ఆయుష్ ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్‌జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డీ.రాజ్యలక్ష్మి, కవిత, వీ.రాజ్యలక్ష్మి, సుమలత, కల్యాణి, స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, రజిత, కవిత, జ్యోత్స్న, ఆయాలు కళ, అనురాధ, భాగ్య, రేణుక పాల్గొన్నారు.

పక్కాగా పథకాలు అమలు చేస్తాం..



మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ

హసన్‌పర్తి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ కార్డులను పక్కాగా అమలు చేస్తామని కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. హసన్‌పర్తి మండలం దేవన్నపేట, మడిపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ పథకం, మహిళలకు రూ.2500ల పింఛన్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్, యువతకు రూ.5లక్షలు, రైతులకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, ఉద్యమకారులకు ఇంటి స్థలం అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో 65వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్, బీసీ సెల్ అధ్యక్షుడు చేరాలు, మడిపల్లి సర్పంచ్ సునీత, విజయ, మహేందర్, చిన్న, నాగరాజు, భిక్షపతి, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆరెల్లి కృష్ణ

వరంగల్: రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆరెల్లి కృష్ణ, ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎల్‌బీనగర్‌లోని ఇఫ్టూ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరవధిక సమ్మెలో ఉంటూ వివిధ రూపాల్లో ఆందోళన సాగిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వాపోయారు. కనీస వేతనాలు, ఉద్యోగాల రెగ్యులరైజేషన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, అప్పారావు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు 19రోజులుగా, మధ్యాహ్న భోజన కార్మికులు 9, ఆశా వర్కర్లు 5రోజులుగా నిరవధికంగా చేస్తున్న సమ్మెలను ప్రభుత్వం వెంటనే విరమింపజేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు కోరారు.


కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి



వంటావార్పు చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ రామేశ్వరం డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాలు, కళాశాలల్లోని కొంతమంది కాంట్రాక్టు లెక్చరర్లు శుక్రవారం విధులు బహిష్కరించి క్యాంపస్‌లోని పరిపాలన భవనం ఎదుట రోడ్డుపై నిరసన తెలిపారు. వంటావార్పు నిర్వహించి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఓయూ నుంచి కో చైర్మన్ వెంకటేశ్వర్లు, తెలంగాణ యూనివర్సిటీ నుంచి డాక్టర్ వెంకటేష్, అగ్రికల్చరల్ యూనివర్సిటీ అధ్యాపకుడు నాగిరెడ్డి, ఆల్ యూనివర్సిటీస్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, నాయకులు అనిల్‌కుమార్, నాగయ్య, సతీష్‌కుమార్, చందులాల్, తూర్పాటి వెంకటేష్, కవిత, దయాకర్, మంజుల, అంజన్‌రావు, కిషన్, విజయకుమార్, కల్పన లక్ష్మి, సౌజన్య భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేసేవరకు పోరాటం



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

హన్మకొండ: కనీస వేతనం అమలు చేసే వరకు మధ్యాహ్న భోజన కార్మికులు పోరాటం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి పిలుపునిచ్చారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ బాలసముద్రంలోని 10 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు.. శుక్రవారం కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తోందని వాపోయారు. కనీస వేతన చట్టం అమలు చేసి ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్మికులు గడ్డం లలిత, విజయ, ఇందిర, వనమాల, కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ధర్నా



తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

కాజీపేట అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని కాజీపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ తెలంగాణ ఆశవర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సమ్మెలో భాగంగా శుక్రవారం ఐదు రోజు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి చిన్నబోయిన శ్రీవాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ.యాకూబీ పాల్గొని మాట్లాడారు. ఆశ వర్కర్లకు రూ.18 వేల వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమ, మహేశ్వరి, ఎల్లమ్మ, స్వప్న, శ్వేత, పుష్ప, పద్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సమసమాజ స్థాపనకు ఉద్యమం

ఖిలా వరంగల్: కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి, కులం, మతం లేని సమసమాజ స్థాపనకు ప్రజలంతా ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. వరంగల్ శివనగర్‌లోని కుల నిర్మూలపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర పాలకులు అధికారం కోసం కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యాన్ని ప్రభుత్వమే అందించాలని కోరారు. నాయకులు రాజు, నరసింహరావు, మైదం పాణి, వెంకటయ్య, ఎల్లయ్య, రాజయ్య, ప్రవీణ్, ఎలియా, మల్లేష్ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

హసన్‌పర్తి: బీజేపీ నాయకుడు మట్టెడ ప్రసాద్ వర్ధంతిని పురస్కరించుకుని హసన్‌పర్తి మండల కేంద్రంలో శుక్రవారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్రపటానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంచంద్రారెడ్డి, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ వార్డు సభ్యుడు పోతరాజు ప్రభాకర్, డివిజన్ అధ్యక్షుడు హరిశంకర్ పాల్గొన్నారు.

పండ్ల మొక్కల అందజేత

ఖిలా వరంగల్: హరితహారం కార్యక్రమంలో భాగంగా వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికి పండ్ల మొక్కలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సార సాంబయ్య, పగడాల సతీష్, బిల్లా రాజు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

గౌడ సభను విజయవంతం చేయండి

నయీంనగర్: అక్టోబర్‌లో 3లక్షల మందితో హైదరాబాద్‌లో నిర్వహించనున్న గౌడ కులస్తుల సభను విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గౌడ్ కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ పిలుపు మేరకు 33 జిల్లాల అధ్యక్షుల ఆధ్వర్యంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్క రవీందర్ గౌడ్, రాజన్నగౌడ్, కర్ణ గౌడ్, రమేష్ గౌడ్, నవీన్ గౌడ్, వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు.

పద్మాక్షి గుండం చుట్టూ ఫెన్సింగ్ వేయాలి

హన్మకొండ అర్బన్: నగరంలోని పద్మాక్షి గుండం కాలుష్య కారకంగా మారకుండా రక్షణగా ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పద్మాక్షి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బయ్య కృష్ణ, ముఖ్య సలహాదారులు నల్లెల రాజయ్య, పెట్టెం గంగాధర్ కోరారు. ఈమేరకు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నయీం, నాయకుడు పులి రజనీకాంత్, కాలనీవాసులు కందుల మనోహర్, నంద నర్సయ్య, పాలకుర్తి భిక్షపతి, సరస్వతి, రమాదేవి, సుగుణ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

కనుల పండువగా గణనాథుడికి కల్యాణం

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడి కల్యాణ వేడుకలు శుక్రవారం కనులపండువగా జరిగాయి. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయిన వోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో దేవతామూర్తుల వివాహ వేడుకలను అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన వోలు వెంకటేశ్వర్లు శర్మ, ఆలయ పరిపాలన అధికారి సాయికృష్ణ శర్మ, దేవులపల్లి సదానందం, శనిగరపు రాజ్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నిరాధార వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..

నయీంనగర్: ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌పై కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి నిరాధార వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని 54వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. డివిజన్‌లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ కేయూ భూములను ఎవరు కబ్జా చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుంటి రజిత శ్రీనివాస్, కందికొండ వేణుగోపాల్, చాతిరి భిక్షపతి, శ్రీనివాస్, సారంగపాణి, శ్రవణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో అక్రమాలు

హన్మకొండ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నకిలీ దస్త్రాలతో కోట్ల రూపాయలను దండుకున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్శం అశోక్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఫోర్జరీ సంతకాలతో నిధులను కాజేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రూ.2.31 కోట్ల నిధులను కొల్లగొట్టడంపై ప్రభుత్వం త్వరితగతిన విచారణ జరపాలని సూచించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మడికొండ: 46వ డివిజన్ రాంపూర్‌లో ప్రాథమిక పాఠశాల నుంచి వాటర్ ట్యాంక్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ మునిగాల సరోజన శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు రాంగోపాల్‌రావు, దేవేందర్‌రావు, విజయ్‌రావు, కరుణాకర్, మారగోని రవి, బొల్లికొండ వినోద్, గాండ్ల భిక్షపతి, దేవయ్య, వెంకటయ్య, సారయ్య, కుమార్, రాజు, గడ్డం రాజ్‌కుమార్, డానియెల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ రెండో కేటగిరీ అడ్మిషన్లలో జరిగిన అవకతవకలపై కేయూ వీసీ ప్రొఫెసర్ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు దుబాసి వాసుదేవ్ అన్నారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల వ్యవహారం సరిగ్గా జరగలేదని ఆందోళన చేసిన విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు పెట్టించి, టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొట్టించిన వీసీ, రిజిస్ట్రార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కేయూలో కొనసాగుతున్న దీక్షలు శుక్రవారం 24వ రోజుకు చేరుకున్నాయి. ఏబీవీపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబాల కిరణ్ మాట్లాడుతూ పీహెచ్‌డీ రెండో కేటగిరి అడ్మిషన్లలో ఎక్కువగా పార్ట్‌టైం అభ్యర్థులకే సీట్లు కేటాయించారని అన్నారు. శిబిరంలో బీజేపీ నాయకులు డాక్టర్ బుర్రి ఉమాశంకర్, బహుజన కళాకారుడు బరిగెల బాబు సంఘీభావం తెలిపారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కాంట్రాక్టు లెక్చరర్లు కళాశాల ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. కళాశాల సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ స్వర్ణలత దీక్షలను ప్రారంభించగా, దీక్షలో జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రావు, ఆరూరి సూర్యం, ప్రసాద్, సాంబశివరావు, ప్రవీణ్‌కుమార్, కర్రె సదాశివ్, రమాదేవి, భాగ్యలక్ష్మి, సాయిశరణ్, లక్ష్మణ్ కూర్చున్నారు.

మరో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు

హన్మకొండ: హనుమకొండలో మరో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించేందుకు టీఎస్ ఎన్పీడీసీఎల్ నిర్ణయం తీసుకుంది. హనుమకొండ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందుజాగ్రత్తలో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని న్యూశాయంపేట, హంటర్‌రోడ్డులో ఒక్కో సబ్‌స్టేషన్‌కు రూ.1.50 కోట్ల వ్యయంతో రెండు 33/11 సబ్ స్టేషన్లు నిర్మించేందుకు ఎన్పీడీసీఎల్ పూనుకుంది.

వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయం



కాశిబుగ్గ: ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన సన్నిహిత మిత్రుడు, అఖిల భారత విశ్వకర్మ పరిషత్ చైర్మన్ రాచమల్ల పున్నమాచారిని ప్రకాశ్ శుక్రవారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో ఐదు రోజులుగా జరుగుతున్న ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో ముచ్చటించారు. సంరక్ష వైస్ చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అజిత్ మహమ్మద్, ఆర్ఎంఓ డాక్టర్ మోహన్‌రావు, డైరెక్టర్ డాక్టర్ నటరాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రవణ్‌కుమార్ ఉన్నారు.